క్లుప్తంగా

ప్రభుత్వ బడులను బలోపేతం చేద్దాం


సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

మద్దూరు(హుస్నాబాద్): ప్రైవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ బడులను బలోపేతం చేద్దామని పీఏసీఎస్ వైస్ చైర్మన్ రాజిరెడ్డి అన్నారు. మండలంలోని లద్నూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయుడు రవీందర్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ శారద, మాజీ సర్పంచ్‌లు బాలరాజు, సోమక్క, సుదర్శన్, సురేష్, మాజీ ఎస్‌ఎంసీ చైర్మన్ భాస్కర్, ఉపాధ్యాయులు ప్రతాప్, విష్ణుమూర్తి, ఉపేందర్, రాజమల్లు పాల్గొన్నారు.

రాజ్యాధికారమే లక్ష్యం


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న డీఎస్పీ నాయకులు

హుస్నాబాద్‌రూరల్: రాష్ట్రంలో 90 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు రాజ్యాధికారమే లక్ష్యంగా ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షుడు విశారదన్ మహారాజ్ రథయాత్ర చేపడుతున్నట్లు జిల్లా అధ్యక్షుడు సదన్‌మహారాజ్ తెలిపారు. శనివారం హుస్నాబాద్‌లో రథయాత్ర కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలను రాజకీయ చైతన్యవంతులను చేయడానికి డీఎస్పీ చేపట్టిన మా భూమి రథయాత్రను జయప్రదం చేయాలన్నారు. ఈ నెల 14న ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ప్రారంభమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాయకులు ఎల్లయ్య, భిక్షపతి, ప్రశాంత్, అమృత్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం


ప్రారంభిస్తున్న బాలవికాస ప్రతినిధులు

కోహెడరూరల్(హుస్నాబాద్): మండలంలోని గుండారెడ్డిపల్లి గ్రామంలో బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో జలదానం కార్యక్రమంలో భాగంగా చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలవికాస సంస్థ కోఆర్డినేటర్లు మాట్లాడుతూ వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు బాలథెరిసా పేరుతో జలదానం అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు సంజాత, సుజాత, రేణుక, లాస్య పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణ

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి శ్రీలక్ష్మీనర్సింహ స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం నియోజకవర్గంలోని ఎల్‌ఎండీ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతులు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దామోదర్, మండల అధ్యక్షుడు రత్నాకర్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ప్రభాకర్, డైరెక్టర్‌లు, నాయకులు ప్రసాద్, రాజయ్య, వేణు, ఐలయ్య పాల్గొన్నారు.

ఘనంగా స్వామివారి ఎదుర్కోలు


విగ్రహాలను ఊరేగిస్తున్న ఆలయ నిర్వాహకులు

దుబ్బాకటౌన్: దుబ్బాక పట్టణంలో శ్రీరామ నవమి వేడుకలు శనివారం ప్రారంభమయ్యాయి. శ్రీ బాలాజీ దేవాలయం, హనుమాన్ దేవాలయ బాధ్యులు స్వామి వారి ఎదుర్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాముడు, సీత, లక్ష్మణుని విగ్రహాలతో ఊరేగించారు. విద్యార్థులు, భక్తుల నృత్యాలు పలువురిని అలరించాయి.

31 గ్రామాలు..
1.30 లక్షల మొక్కలు

- షెడ్ నెట్ నీడలో నర్సరీల పెంపకం
- వేసవిలో ప్రత్యేక చర్యలు
- మొక్కలు ఎండిపోకుండా రక్షణ
- ప్రతి నర్సరీలో 3 వేల నుంచి 6వేల వరకు
- మంత్రి ఆదేశాల మేరకు 31వేల ఈత మొక్కలు


కట్కూర్ నర్సరీలో ఏర్పాటు చేసిన గ్రీన్ షెడ్‌నెట్

అక్కన్నపేట(హుస్నాబాద్): రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన వన మహోత్సవంలో భాగంగా ప్రతి పల్లెలో నర్సరీ ఏర్పాటు చేసి మొక్కల పెంపకం చేపట్టారు. ప్రతి మొక్క బతికేలా చర్యలు తీసుకుంటున్నారు. వేసవిలో నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుండా షెడ్‌నెట్ల(చలువ పందిళ్ల)ను ఏర్పాటు చేస్తున్నారు. దీంతో ఎండ తీవ్రతను తగ్గించి, మొక్కలు ఎండిపోకుండా కాపాడుతున్నారు. అక్కన్నపేట మండల పరిధిలో 31 గ్రామ పంచాయతీల్లో ప్రభుత్వ లక్ష్యం మేరకు మొక్కలు పెంచుతున్నారు. జూన్, జులై మాసం నాటికి దాదాపు 1.30లక్షల మొక్కలను సిద్ధంగా ఉంచాలని అధికారులు భావిస్తున్నారు. ప్రతి పల్లె నర్సరీలో సుమారుగా 3వేల నుంచి 6వేలకు తగ్గకుండా మొక్కలు పెంచి జూన్‌లో వనమహోత్సవం కార్యక్రమంలో నాటేందుకు సిద్ధం చేస్తున్నారు. ప్రతి నర్సరీలో షెడ్‌నెట్ ఏర్పాటు చేసి, వేసవిలో మొక్కలను ఎండల నుంచి కాపాడుతున్నారు. అలాగే ఎండిపోకుండా ఉదయం, సాయంత్రం కూలీలతో నీటిని పోయిస్తూ సంరక్షిస్తున్నారు. పంచాయతీల్లో రైతులకు అవసరమైన టేకు మొక్కలు, ఇంటి అవసరాలకు అవసరమైన పూలు, పండ్ల మొక్కలను ఇంటింటికీ పంపిణీ చేసేందుకు సిద్ధం చేస్తున్నారు. నర్సరీల్లో గానుగ, చింత, వేప, గుల్‌మొహర్, మందార, గులాబీ, ఉసిరి, మునగ తదితర మొక్కలు ఉన్నాయి.

ప్రతి నర్సరీలో వెయ్యి ఈత మొక్కలు

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు ప్రతి నర్సరీలో వెయ్యి ఈత మొక్కలకు తగ్గకుండా పెంచుతున్నారు. మొత్తం 31వేల ఈత మొక్కలను పెంచేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు.

లక్ష్యం మేరకు..



వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జూన్ నాటికి మండలంలో 1.30 లక్షల మొక్కలను సిద్ధం చేశాం. నర్సరీలో వివిధ రకాల మొక్కలు పెంచుతున్నాం. ఈ సారి ప్రతి నర్సరీలో వెయ్యి ఈత మొక్కలను పెంచుతున్నాం. వనమహోత్సవంపై ప్రజల్లో కూడా అవగాహన పెరిగింది.

– ప్రభాకర్ గౌడ్, ఉపాధి హామీ ఏపీఓ, అక్కన్నపేట మండలం

విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయం


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

గజ్వేల్‌రూరల్: విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎస్‌ఎఫ్‌ఐ ముందుకు సాగుతుందని ఎస్‌ఎఫ్‌ఐ గజ్వేల్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు వంశీ, ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. ఈనెల 25, 26, 27 తేదీల్లో ఖమ్మంలో జరుగనున్న తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలకు సంబంధించిన కరపత్రాలను శనివారం గజ్వేల్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యారంగం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కార్పొరేటీకరణకు కుట్ర పన్నుతున్నాయని ఆరోపించారు. మత సామరస్యం, లౌకిక, ప్రజాస్వామ్య రాజ్యాంగ విలువలకు ప్రాధాన్యతనిస్తూ, వాటి పరిరక్షణకు ఎస్‌ఎఫ్‌ఐ పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు ప్రణయ్, సాగర్, రాజు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

దళితబంధు కోసం లబ్ధిదారుల నిరసన


అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు

బెజ్జంకి(సిద్దిపేట): రెండో విడుతలో మంజూరు చేసిన దళితబంధు నిధులను లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం మండలంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద లబ్దిదారులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర సలహాదారు దీటి బాలనర్సు మాట్లాడుతూ ఎన్నికల ముందు లబ్ధిదారుల ఖాతాల్లో 3 లక్షల చొప్పున గత ప్రభుత్వం జమచేస్తే.. ఫ్రీజ్ చేసి కలెక్టర్ ఖాతాలో వేశారన్నారు.

ఆలయానికి గ్రానైట్ వితరణ

చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని విఠలాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పెద్దమ్మ దేవాలయానికి ఎమ్మెల్యే హరీశ్‌రావు గ్రానైట్‌ను విరాళంగా అందజేశారు. లక్ష రూపాయల విలువైన గ్రానైట్‌ను శనివారం దేవాలయానికి పార్టీ నాయకుల ద్వారా పంపించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ నవీన్, పెద్దమ్మ దేవాలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే హరీశ్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ


చేర్యాల(సిద్దిపేట): లబ్ధిదారురాలికి చెక్కు అందజేస్తున్న నర్సింగరావు

చేర్యాల(సిద్దిపేట): పట్టణ కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను శనివారం మాజీ జెడ్పీటీసీ సభ్యుడు కొమ్ము నర్సింగరావు పంపిణీ చేశారు. పట్టణానికి చెందిన ఎండీ.ఖాజా పాషాకు రూ.60 వేలు, యాంసాని అనసూర్యకు రూ.42,500, ఆయేషా తస్మీనకు రూ.60వేలు, పెద్దరాజుపేటకు చెందిన అంకని అజయ్‌కి రూ.60వేలు, వీరన్నపేటకు చెందిన పొన్నబోయిన కవితకు రూ.25వేలు మొత్తం రూ.2.47,500 చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కో–ఆప్షన్ సభ్యుడు ఖాజా, నాయకులు యాదగిరి పాల్గొన్నారు.

చిన్నకోడూరు మండలంలో..

చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన లింగంపల్లి శ్రీలతకు శనివారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కును కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి నాయిని నర్సింహా రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి

అన్ని వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ నెరవేర్చాలని పలువురు పేర్కొన్నారు. శనివారం ఆయన జయంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా జగ్జీవన్ రామ్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి పలు పార్టీల నాయకులు, పలు ప్రజా సంఘాల ప్రతినిధులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉప ప్రధానిగా ఆయన దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు.


దుబ్బాక: దుబ్బాకలో జయంతి వేడుకల్లో ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య తదితరులు


సిద్దిపేటఎడ్యుకేషన్: జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న జిల్లా ఇంటర్ విద్యాధికారి రవీందర్‌రెడ్డి, అధ్యాపకులు


జగదేవ్‌పూర్(గజ్వేల్): బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


హుస్నాబాద్: మున్సిపల్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న వివిధ సంఘాల నాయకులు


గజ్వేల్‌రూరల్: గ జ్వేల్‌లో బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న డీసీసీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి తదితరులు


ప్రశాంత్‌నగర్(సిద్దిపేట) : బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న సిద్దిపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల తదితరులు

శ్రీరామనవమి వేడుకలకు సర్వం సిద్ధం

- ముస్తాబైన ఆలయాలు
- నేడు వైభవంగా సీతారామచంద్రుల కల్యాణం
- తరలిరానున్న భక్తులు


దుబ్బాక: వీరాంజనేయ ఆలయంలో సీతారామచంద్రుల ఉత్సవ విగ్రహాలు

దుబ్బాక: జిల్లా వ్యాప్తంగా శ్రీరామనవమి సందర్భంగా ఆలయాలు ముస్తాబయ్యాయి. రామాలయాలు, ఆంజనేయ స్వామి ఆలయాల్లో ఆదివారం సీతారామచంద్రస్వామి కల్యాణోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేశారు. దుబ్బాక పట్టణంలోని వీరాంజనేయ ఆలయం, పోలీస్‌స్టేషన్ వద్ద ఆంజనేయుడి ఆలయంతో పాటు బాలాజీ ఆలయంలో సీతారామచంద్రుల కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. మండలంలోని పోతారంలో హనుమాన్ ఆలయంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొననున్నారు.

మిరుదొడ్డి మండల కేంద్రంలో..

మిరుదొడ్డి(దుబ్బాక): మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ఆదివారం రాములోరి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ తోట కమలాకర్ రెడ్డి తెలిపారు. గ్రామంలో అన్ని వర్గాలను భాగస్వామ్యం చేయడానికి గోటితో వలిచిన అక్షింతల దీక్షలను చేపట్టినట్లు తెలిపారు. చలువ పందిళ్లలో స్వామివారి కల్యాణం, రథం ఊరేగింపు, అన్నప్రసాద వితరణ నిర్వహిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు రాజగోపాలచారి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అంజిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, స్వామి, మల్లేశం, కుమార్, చంద్రకుమార్, నర్సింహులు, నందిని మాస్టర్ పాల్గొన్నారు.

పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి

గజ్వేల్ ఏసీపీ పురుషోత్తంరెడ్డి



గజ్వేల్‌రూరల్: ప్రశాంత వాతావరణంలో పండుగలను జరుపుకోవాలని గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి పేర్కొన్నారు. శనివారం గజ్వేల్‌లోని పీఎస్‌ఆర్ గార్డెన్స్‌లో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. ఏదైనా ఘటన జరిగితే మత, కుల పెద్దలు ముందుకు వచ్చి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, అలాగే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. శ్రీరామనవమితో పాటు హనుమాన్ శోభాయాత్రను శాంతియుత వాతావరణంలో జరుపుకునేలా అందరూ సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ సీఐ సైదా, గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ నర్సయ్యతో పాటు ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సీతారాముల కల్యాణం పోస్టర్ ఆవిష్కరణ


వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి తదితరులు

గజ్వేల్‌రూరల్: భద్రాచలం సీతారాముల కల్యాణ వాల్ పోస్టర్లను ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి శనివారం ఆవిష్కరించారు. గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లోగల త్రిశక్తి ఆలయంలో రామకోటి భక్తసమాజం వ్యవస్థాపకుడు రామరాజు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆకుల నరేశ్‌బాబు, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళితో పాటు భక్తులు పాల్గొన్నారు.

యూత్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నరేశ్


నరేశ్‌ను సన్మానిస్తున్న మల్లారెడ్డి, సభ్యులు

తొగుట(దుబ్బాక): మండలంలోని కాన్గల్ గ్రామ శివాజీ సేన యూత్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కర్రోల్ల నరేశ్ ఎన్నికయ్యారు. గ్రామ యువకులు శనివారం సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా భాను ప్రకాశ్‌గౌడ్, మహిపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రమేశ్‌గౌడ్, కోశాధికారిగా హరీశ్‌గౌడ్‌లు మరో వందమంది యువకులతో కార్యవర్గాన్ని ఎనున్నకున్నారు. ఈ సందర్భంగా నరేశ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామన్నారు. అనంతరం విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి మల్లారెడ్డి ఎన్నికైన కార్యవర్గ సభ్యులను సన్మానించారు.

బౌద్ధ మార్గంలో పయనిద్దాం


అశోక మహారాజు చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): అశోక మహారాజు చూపిన బౌద్ధ మార్గంలో అందరం పయనిద్దామని, బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా రాష్ట్ర నాయకులు పేర్కొన్నా రు. శనివారం జిల్లా కేంద్రంలో అశోక మహారాజు 2329వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యుద్ధాలతో సాధించలేనిది, కేవలం శాంతితో సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పర మల్లేశం, శంకర్, తిరుపతి, సాయిబాబా, ఎల్లేశ్, సంతోష్ కుమార్, మొగలాజీ, గంగోత్రి, పూలే, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం


చేర్యాల(సిద్దిపేట): పాదయాత్రలో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి , నాయకులు

చేర్యాల(సిద్దిపేట): రాజ్యాంగం ద్వారానే ప్రజలకు మేలు జరుగుతుందని, అలాంటి రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించాలని చూస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పిలుపునిచ్చారు. కేంద్ర మంత్రి అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని ఆకునూరులో పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ లకావత్ దన్వంతి అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ దేశ ప్రజల స్వేచ్ఛకు భంగం కలిగించేలా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. కార్యక్రమలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవి, పీఏసీఎస్ చైర్మన్ కృష్ణాగౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి ఆగంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లేశం, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్‌కృష్ణ, నాయకులు నానిబాబు, సంతోష్‌రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.


చిన్నకోడూరు(సిద్దిపేట): గోనెపల్లిలో మాట్లాడుతున్న టీపీసీసీ కార్యదర్శి మహేందర్ రావు


సిద్దిపేటజోన్: పాదయాత్రలో నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ హరికృష్ణ , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తు